క్లుప్తంగా

రాములోరి ప్రసాదం పంపిణీ



ప్రసాదం పంపిణీ చేస్తున్న నాయకులు

కుల్కచర్ల: అయోధ్య రాముల వారి ప్రసాదాన్ని హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు, బీజేపీ నేతలు బుధవారం మండల కేంద్రంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేరిరాంరెడ్డి, బీజేపీ జిల్లా కార్యవర్గసభ్యుడు మైపాల్, ఆ పార్టీ నాయకులు, సంఘం నాయకులు సొమ్యారెడ్డి, నారాయణ, మైపాల్, నరేష్, భీమయ్య, కర్ణయ్య, బిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించండి



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న ఎంపీపీ

కొడంగల్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో బుధవారం పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం, పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. వార్షిక పరీక్షల్లో అధిక మార్కులు సాధించి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల జాయింట్ సెక్రటరీ లోకుర్తి జయతీర్థాచారీ, కోశాధికారి అంబదాస్‌రావ్, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, గోడల రాంరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకా



టీకా వేస్తున్న వైద్యురాలు గీత

మోమిన్‌పేట: గాలికుంటు వ్యాధి నివారణకు ముందస్తుగా పశువులకు టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి గీత సూచించారు. బుధవారం మండల పరిధి ఏన్కతల గ్రామంలో 298 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వ్యాధి సోకిన పశువులు బక్కచిక్కి పోవడంతో పాటు, కాలి గిట్టలలో పుండ్లు అవుతాయని తెలిపారు. తద్వారా రైతులు నష్టపోతారని పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉచితంగా టీకాలు వేస్తామని, పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇందులో జూనియర్ పశువైద్యాధికారి శివరామహరి, మానేశ్వర్ తదితరులు ఉన్నారు.

టాపర్‌గా నిలిస్తే రూ.25 వేల ప్రోత్సాహకం



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేస్తున్న దాత

పెద్దేముల్: పదో తరగతి పరీక్షల్లో మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థికి నా వంతు ప్రోత్సాహకంగా రూ.25 వేల నగదును అందజేస్తానని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. బుధవారం మండల పరిధి తట్టెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లోని పదో తరగతి విద్యార్థులకు స్టేషనరి సామగ్రి అందజేశారు. అనంతరం మాట్లాడారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా ధైర్యంగా పరీక్షలు రాసి, టాపర్‌గా నిలవాలని కోరారు. విద్యాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపాల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం

డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్‌సింగ్

షాద్‌నగర్: రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమని డిప్యూటీ తహసీల్దారు ఆనంద్‌సింగ్ అన్నారు. బుధవారం పట్టణంలోని బీఎంఎం డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువకేంద్రం, ఫెమినా మహిళా సేవా మండలి ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ తహసీల్దారు ఆనంద్ సింగ్ హాజరై మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఓటును అమ్ముకోవద్దని న్యాయబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మశ్చందర్, అధ్యాపకులు మణివర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం

- అన్ని వర్గాల అభ్యున్నతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యం
- కార్పొరేషన్ల ఏర్పాటుతో అందిరికీ మేలు
- కుల సంఘాల కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్‌దే
- హర్షంవ్యక్తం చేస్తున్న ఆర్యవైశ్య, మున్నూరు కాపు సంఘాలు



పరిగి: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్యులు



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వైశ్యులు

పరిగి/కొడంగల్: ఆర్యవైశ్య, మున్నూరుకాపు తదితర కులాల చిరకాల స్వప్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారని ఆయా సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 16 కార్పొరేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ.. బుధవారం పరిగి, కొడంగల్, ధారూరు తదితర ప్రాంతాల్లో సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం పరిగి మండల అధ్యక్షుడు మధుసూదన్, జోన్ ఇన్‌చార్జి ఆకారం జగన్‌లు మాట్లాడారు. ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుందని హర్షం వ్యక్తంచేశారు. వైశ్యుల అభ్యున్నతికి కార్పొరేషన్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం ఆధ్వర్యంలో పలుమార్లు పోరాడినా.. కాలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మా కల నెర వేర్చిందని, వైశ్యులు ఎల్లప్పుడూ ఆ పార్టీకి అండగా నిలుస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి వేముల కిరణ్, రాజు, సత్యనారాయణ, పాలది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

16 కార్పొరేషన్లు ఏర్పాటు..

కొడంగల్: కొడంగల్ నుంచి గెలిచి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కటుకం శివకుమార్ గుప్తా అన్నారు. వైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా సీఎం చిత్రపటానికి సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం కోసం 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ నిర్ణయంతో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నందారం ప్రశాంత్, కొత్త ఎల్లయ్య, చిద్రి వినోద్‌కుమార్, ఆకుల ప్రవీణ్, లక్ష్మీనారాయణ గుప్తా, చందు, వెంకట్‌రెడ్డి, గోడల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మున్నూరు' నేతల హర్షం

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌కు ఆ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది పెంటయ్య, ప్రధాన కార్యదర్శి మున్నూరు జైపాల్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ కోసం మున్నూరు కాపులు పోరాటం చేశారని గుర్తు చేశారు. కాపుల జీవనం వ్యవసాయంపై ఆధార పడి ఉందని, నీరు లేక సాగు చేయలేకపోతున్నారని తెలిపారు. రాష్ట్రం వచ్చిన తర్వాత, తమ బతుకులు మారుతాయని భావిస్తే, గత ప్రభుత్వం నీరుగార్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఏకంగా 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందని హర్షం వ్యక్తంచేశారు. వీటి ద్వారా అన్ని వర్గాలకు మేలు జరగనుందని పేర్కొన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో అండగా ఉంటాం

ధారూర్: ప్రభుత్వం ముదిరాజ్‌లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై ఆ సంఘం నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లను గుర్తించి, కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచామని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లోనూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఇందులో వికారాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అశోక్ ముదిరాజ్, వెంకట్, సంగమేశ్వర్, మల్లేశ్, శ్రీనివాస్, యాదగిరి, కృష్ణ, చంద్రయ్య, శివ, నారాయణ, సుభాష్, శాంతప్ప తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్, స్పీకర్ తదితరుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నేతలు

మహిళా సంఘాలకు మంచి రోజులు

ఏపీఎం ఆనంద్ కుమార్

తాండూరు రూరల్: మహిళా సంఘాలకు మంచి రోజులు రానున్నాయని ఐకేపీ, ఏపీఎం ఆనంద్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధి చెన్‌గేస్‌పూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను అందజేస్తుందని చెప్పారు. క్రమం తప్పకుండా రుణాలు చెల్లించి, సంఘాలను బలోపేతం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా సంఘం సభ్యులకు జీవిత బీమా కింద రూ.5 లక్షలు ఇస్తుందని వెల్లడించారు. ఇక్కడ ఇప్పటి వరకు బ్యాంకు లింకేజీ కింద మహిళా సంఘాలకు రూ.3 కోట్లు, మహిళా సమాఖ్య కింద రూ.4 లక్షల రుణాలు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీసీ వెంకటేశ్, వీఓఏ సంతోషిణి, మహిళలు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం ఆనంద్‌కుమార్

ఆర్థిక సహాయం

కుల్కచర్ల: పేద విద్యార్థుల అభ్యున్నతికి చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని బీజేపీ మండల కోశాధికారి ఆంజనేయులు అన్నారు. బుధవారం హన్మ్యనాయక్ తండా గ్రామపంచాయతీ హీర్యానాయక్ తండా విద్యార్థినికి రూ.2,500లను ఆర్థిక సహాయంగా అందజేశారు. కొండా పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ సహాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో నాయకులు అంజిలయ్య, ప్రభు, గోపాల్, భాస్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న అరుణజ్యోతి

అనంతగిరి: ఐద్వా, సీఐటీయూ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. చట్టసభల్లో సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. స్త్రీలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు అరికట్టాలని, అదే సమయంలో మహిళల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు భారతి, అనసూయ, రేణుక, లీలావతి, వెంకటమ్మ, మంగమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.

సైంటిస్టులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లదే



ఎగ్జిబిట్లను తిలకిస్తున్న చైర్‌పర్సన్, కౌన్సిలర్

అనంతగిరి: పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్‌ఫెయిర్‌లు ఎంతగానో దోహదపడతాయని చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల అన్నారు. బుధవారం పట్టణంలోని వింటేజ్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌లో.. చిన్నారులు చేసిన ఎగ్జిబిట్స్‌ను ఆమె పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులను సైంటిస్టులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. చిన్నారులకు ప్రతి విషయంపై పూర్తి అవగాహన కలిగించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు విషయంలో.. ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ.. వారి పురోగతిపై ఆరా తీయాలని చెప్పారు. ఇందులో కౌన్సిలర్ శ్రీదేవి, స్కూల్ కరస్పాండెంట్ అనిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు



క్యారీ బ్యాగులు పంపిణీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

షాబాద్: చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు అని ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధి బోడంపహాడ్ గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులు మోదీ ప్రభుత్వం చేసినవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లను నమ్మే స్థితిలో లేరన్నారు. మోదీ తొమ్మిదేళ్ల పాలనలోని విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి విజయంకోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మండల అధ్యక్షుడు కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, రాము, కూతురు మహేందర్, మాణెయ్య, రవీందర్‌రెడ్డి, రవిగౌడ్, బర్క మహేందర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి..

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మన్మర్రి, బోడంపహాడ్ గ్రామాల్లో మహిళలకు, క్యారీ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకుందాం అంటూ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించుకోవాలని అవగాహన కల్పించారు.

కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు

మొయినాబాద్: ప్రభుత్వ భూములను కాపాడటమే మా బాధ్యత, కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడటం మా బాధ్యత అని అన్నారు. మొయినాబాద్ మండలంలో కొంత మంది ప్రభుత్వ భూముల పక్కనే ప్రైవేటు భూములను కొనుగోలు చేసిన అనంతరం ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు చేపట్టినా, భూములను కబ్జా చేసి, నిర్మాణాలు చేపట్టినా వెంటనే కూల్చివేయిస్తామన్నారు.

మహనీయుల సేవలు చిరస్మరణీయం

మొయినాబాద్: మహనీయుల సేవలు చిరస్మరణీయమని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేశ్ పేర్కొన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభల వాల్‌పోస్టర్‌ను పీడీఎస్‌యూ, పీవైఎల్ సంఘాల నాయకులు బుధవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా మార్చి 15 నుంచి 30 వరకు జిల్లా వ్యాప్తంగా సభలు, సదస్సులు నిర్వహిస్తామన్నారు. సదస్సుల్లో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను యువత నిలదీయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ డివిజన్ ఇన్‌చార్జి కాడిగళ్ల ప్రవీణ్, జైపాల్, శ్రీకాంత్, సురేష్, అశోక్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణాన్ని నిలిపి వేయాలని వినతి

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం పద్మారం గ్రామంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న చర్చి నిర్మాణాన్ని నిలిపివేయాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సభ్యులు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఆసుపత్రికి కేటాయించిన గ్రామకంఠం స్థలంలో అక్రమంగా చర్చి నిర్మిస్తున్నా పంచాయతీ కార్యదర్శి దీరజ్ అడ్డకోవడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ విషయమై తగిన విచారణ చేయించి, బాధ్యులను శిక్షించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ ఉపాధ్యక్షుడు బలరాం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్, కార్యదర్శి నర్సింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్, నరసింహా, మోహన్ పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాయకులు

తాండూరు రూరల్: సుదీర్ఘ కాలంగా ఉన్న డ్రైనేజీ సమస్య తీరిందని సీనియర్ నాయకులు ఆర్.వెంకటేశం, రాజుగౌడ్‌లు అన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో కొత్తగా నిర్మించిన డ్రైనేజీ పనులను బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారివురు మాట్లాడారు. కోనాపూర్ గ్రామం బంటు రాములు ఇంటి నుంచి వాగు వరకు కాల్వ నిర్మించామని చెప్పారు. సుమారు 50 ఏళ్లుగా మురుగు కాల్వలేక, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుత నిర్మాణంతో సమస్య పరిష్కారం అయిందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు. ఇందులో వెంకటయ్య తదితరులు ఉన్నారు.

మసీదుల వద్ద సౌకర్యాలు కల్పించండి



మైనార్టీ నాయకులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్

అనంతగిరి: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మసీదుల వద్ద తగిన సౌకర్యాలు కల్పించాలని పలువురు మైనార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజులకు వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించి ఆమె.. సంబంధిత అధికారులను పిలిపించి ఏర్పాట్లపై ఆరా తీశారు. ప్రార్థనాలయాల వద్ద తాగు నీరు, పరిసర ప్రాంతాల్లో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణలో లోటు ఉండకూడదని ఆదేశించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎర్రవల్లి జాఫర్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు సర్ఫరాజ్, టౌన్ అధ్యక్షుడు హాజీ పాష, కార్యదర్శి ముస్తాక్, కొత్తగడి ఉస్మాన్, జహంగీర్, మహ్మద్, లాల్ మహ్మద్, జిలాని, ఖాలెద్, మౌలానా, కుతుబుద్దీన్ ఉన్నారు.

అతివలు అన్ని రంగాల్లో రాణించాలి

- వైద్యాధికారి డాక్టర్ సరిత
- ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ సరిత

ఇబ్రహీంపట్నం రూరల్: మహిళలు అన్ని రంగాల్లో చైతన్యం కావాలని ఇబ్రహీంపట్నం వైద్యాధికారి డాక్టర్ సరిత పేర్కొన్నారు. ఐసీడీఎస్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం మండలం పరిధిలోని ఉప్పరిగూడ రైతు వేదికలో నిర్వహించారు. అనంతరం 'పోషణబీ.. పాడిబీ' అనే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ధాన్యం పెంపకం, పోషకాలు అందే ఆహార పదార్థాలు, చిరుధాన్యాల ప్రాధాన్యతను మహిళలకు వివరించారు. ముఖ్యఅతిథులుగా విచ్చేసిన వైద్యాధికారి డాక్టర్ సరిత మాట్లాడుతూ.. మహిళలపై వనరులను వెచ్చించాలని దేశ పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వాలు మహిళ రక్షణ కోసం చట్టాలను మరింత కఠినతరం చేయాలన్నారు. ఆడపిల్లల ప్రాధాన్యత తెలియజేయాలని చెప్పారు. అమ్మలేని అవని దండగన్నారు. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను ,దౌర్జన్యాలను కట్టడి చేయడానికి ప్రతి మహిళ శక్తివంతురాలు కావాలని సూచించారు. అనంతరం సీడీపీఓ శాంతిశ్రీ మాట్లాడుతూ.. చట్టాలపై అవగాహన అవసరమన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ భారతి, హర్షిత, జిల్లా పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, సూపర్‌వైజర్లు సత్తమ్మ, సరళ, పల్లవి, అరుణ, కల్పన, అంగన్‌వాడీ లీడర్లు రాజ్యలక్ష్మి, బేబి పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు చెల్లించండి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు



ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న రాజు

షాద్‌నగర్ రూరల్: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ బుధవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, డంపింగ్‌యార్డు, హరితహారం, పల్లె ప్రకృతివనం, వైకుంఠ ధామం వంటి పనులు చేపడుతున్నారన్నారు. ప్రభుత్వం నెలకు రూ.8,500 చొప్పున చెల్లిస్తుందని, గత 6 నెలల నుంచి కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జీపీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనునాయక్, సాయిబాబా, జంగయ్య, మల్లేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల అభివృద్ధికి సహకరిస్తాం

మహమ్మద్ అలీ ఇబ్రహీం



వితరణ బెంచీల్లో కూర్చున్న విద్యార్థులు, టీచర్లు

షాద్‌నగర్: విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని, మంచి ఉత్తీర్ణత సాధించాలని ఐ సడక్ జడ్చర్ల ఎక్స్‌ప్రెస్‌వే టోల్‌ప్లాజా మేనేజర్ మహమ్మద్ అలీ ఇబ్రహీం అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని దూసకల్ ప్రభుత్వ పాఠశాలకు ఐ సడక్ సంస్థ జడ్చర్ల ఎక్స్‌ప్రెస్‌వే టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు మౌలిక వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. సర్కారు బడుల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహాయ సహకారాలను అందిస్తామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సడక్ సంస్థ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, అడ్మిన్ జగదీశ్, ప్రధానోపాధ్యాయురాలు కరుణశ్రీ పాల్గొన్నారు.

బూర్గులను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనునాయక్

షాద్‌నగర్ రూరల్: బూర్గుల గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. బుధవారం బూర్గుల రామకృష్ణారావు జయంతిని పురస్కరించుకొని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని బూర్గుల విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సదర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ తొలి ముఖ్యమంత్రిగా, రెండు రాష్ట్రాలకు గవర్నర్‌గా అనేక సేవలను అందించారని కొనియాడారు. కార్యక్రమంలో హరికృష్ణగౌడ్, రమేష్, రాజు, రవి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం ఉంటే.. ఫలితం మీదే

మర్పల్లి: విద్యర్థులు లక్ష్యం ఎంచుకొని, ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చని హెచ్ఎం శ్రీశైలం అన్నారు. బుధవారం మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10 తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడారు. పది పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఉత్తీర్ణత, సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. అంతకు ముందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



ఉపాధ్యాయులతో విద్యార్థులు